నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం 27 సెప్టెంబర్ 2024 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు : 08

# పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



- కమిషనర్ తో కలిసి హెల్త్ క్యాంప్ ప్రారంభించిన మేయర్, ఎమ్మెల్యే
- క్యాన్సర్ పరీక్షల నిర్వహణకు ప్రత్యేక శిబిరం ఏర్పాటు

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** స్వచ్చతా హి సేవా-2024 కార్యక్రమంలో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ప్రతిమ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ వారి సహకారంతో పారిశుధ్య సిబ్బంది, సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ లకు బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరం (హెల్త్ క్యాంప్) ను వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే, నగర మేయర్ గుండు సుధారాణి కలిసి ప్రారంభించారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే, మేయర్ కు వైద్య పరిక్షలు చేయడం జరిగినది. ఎమ్మెల్యే, మేయర్ కమీషనర్ ల చేతుల మీదుగా పారిశుధ్య సిబ్బందికి, హెల్త్ కార్డ్ లు, హెల్త్, పిపిఈ కిట్ లను అందజేశారు. డాక్టర్లు కార్మికులకు నిర్వహిస్తున్న వైద్య పరీక్షల తీరును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కమిషనర్, నగర మేయర్ మాట్లాడుతూ బల్దియాలో అధికంగా మహిళ కార్మికులు ఉన్నారని, హెల్త్ క్యాంపులో భాగంగా క్యాన్సర్ స్క్రీనింగ్, పరీక్షలు నిర్వహించడం జరుగుతున్నదని, సిబ్బంది ఆరోగ్య పరిరక్షణ లో భాగంగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడానికి ప్రతిమ ఆసుపత్రి వారి సహకారాన్ని తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఉద్యోగులతో పాటు వారి కుటుంబసభ్యులు కుడా ఆరోగ్యంగా ఉండాలన్నదే బల్దియా ప్రధాన ఉద్దేశ్యమని, ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ఉన్నపుడు మాత్రమే కుటుంబం ఆరోగ్యం గా ఉంటుందని ఎమ్మెల్యే అన్నారు. కార్పొరేషన్ లో పనిచేస్తున్న సానిటేషన్ సిబ్బంది కి మాస్టర్ చెకప్ కోసం ఆరోగ్య కార్డులు అందజేయాలని ప్రతిమ హాస్పిటల్ వారిని కోరడం జరిగిందని, హాస్పిటల్ యాజమాన్యం డిస్కౌంట్ ద్వారా మున్సిపల్ సిబ్బందికి కార్డులను అందజేస్తే క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేసుకోవడానికి అవకాశం ఉంటుందని అన్నారు. శానిటేషన్ సిబ్బంది కి కార్పొరేషన్ ద్వారా హెల్త్, సానిటేషన్ కిట్లను అందజేయడం జరుగుతున్నదని, క్షేత్ర స్థాయి లో సేవలు అందించే సిబ్బందికి క్రమం తప్పకుండా పరీక్షలు అవసరం అని తెలిపారు. శానిటేషన్ విభాగం లో మహిళ కార్మికులదే సింహభాగం అని, వారి ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా క్యాన్సర్ పరీక్షల కోసం ప్రత్యేకంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, డయాగ్నోసిస్ తోపాటు మందులు కూడా అందజేయడం జరుగుతుందని, ఆరోగ్య శ్రీ ద్వారా అందించాల్సిన వైద్య సౌకర్యాలు అందేలా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, సి హెచ్ ఓ రమేష్, టిపిఓ రాజేష్ గౌడ్, డి ఎఫ్ ఓ శంకర్ లింగం, బయలజిస్ట్ మాధవ రెడ్డి, ప్రతిమ ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ అవినాష్ తిప్పని, డాక్టర్ రాహుల్ నారాయణ్, క్లినికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ సుచిత్ర తిప్పని, హేడ్, నెక్ సర్జరీ ఆంకాలజీస్ట్ డాక్టర్ అభినవ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఫ్యాషన్ డిజైన్‌పై అవగాహన



**చేవెళ్ల సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** ఫ్యాషన్ డిజైన్ పై ఆసక్తి ఉన్న విద్యార్థులకు, సాంకేతిక నైపుణ్యాలతో శక్తివంతంగా ఎదగడానికి ఫ్యాషన్ డిజైన్గా ఎదగడానికి మంచి వేదిక! గురువారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలల విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ఒకేషనల్ కోర్స్ చదువుతున్న విద్యార్థులను సన్ సిటీలోని (ఎస్ సి ఎఫ్ టి) ఫ్యాషన్ ఇన్స్టిట్యూట్ కు ఫ్యాషన్ డిజైనర్ పైన, మెలుకువలు అవగాహనపై కలిగించేందుకు తీసుకెళ్లారు. విద్యార్థులు ఫ్యాషన్ డిజైన్ కి సంబంధించిన మెలకువలు, అవగాహన శిక్షణ గురించి ఉపాధ్యాయుడు కృష్ణ, విద్యార్థులకు వివరించారు. అనంతరం ఫ్యాషన్ డిజైనర్ లో విద్యార్థులకు చాలా అవకాశాలు ఉన్నాయని, భవిష్యత్తులో ఫ్యాషన్ డిజైనర్ నేర్చుకున్న వారు స్వయం శక్తితో ఇన్స్టిట్యూట్లో ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ఉపాధ్యాయురాలు నర్సింగమ్మ, ఇంచార్జ్ ఉపాధ్యాయులు వినోద్ ఉపాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్, విద్యార్థులు పాల్గొన్నరు.

# ఇసుక రీచ్‌ల గుర్తింపునకు ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల టౌన్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్ ) :** జిల్లాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇసుక రీచ్లను గుర్తించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో మైనింగ్, జిల్లా పంచాయతీ అధికారి, ఇతర అధికారులతో ఇసుక రీచ్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల నిర్వహణ వర్షాల కారణంగా నిలుపుదల చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాల మేరకు ఇసుక సరఫరా చేసేందుకు జిల్లాలో నూతన ఇసుక రీచ్లను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, ప్రభుత్వానికి నివేదించి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఎ.డి. జగన్మోహన్రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి ఉత్సవాలు



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్) :**గురువారం నాడు జిల్లా కలెక్టరేట్ లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129 వ జయంతి ఉత్సవ కార్యక్ర మంలో కలెక్టర్ పమేలా సత్పతి జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు అని కొనియడారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మి కిరణ్, డిఆర్ఓ పవన్ కుమార్ రెవిన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్ బీసీ సంఘాల నాయకులు,అది మల్లేశం పటేల్, ఎన్నం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదే

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్26 నినాదం న్యూస్) :** ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత అధికారులదే ప్రభుత్వ నిబంధనల ప్రకారం భూదాన్ భూములు అమ్మ కూడదు కొనకూడదు. కానీ కొందరు అక్రమార్కులు అవేమీ పట్టించుకోవడం లేదని కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహ వ్యక్తం చేశారు. ఓల్డ్ ఆల్వాల్ కృష్ణమ్మ ఎంక్లేవ్ లో భూదాన్ భూములను తహసిల్దార్ రాములు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ రాముడు మాట్లాడుతూ భూదాన్ భూములు అమ్మడం కొనడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయి. లావాదేవీలు జరిపితే కట్టిన చర్యలు తీసుకుంటామని. పట్టా మార్పిడి జరిగిన భూములపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చర్యలుతీసుకుంటామన్నారు. కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ భూదాన్ భూములను పుట్టుపూర్వతాలు పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ కు కార్పొరేటర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమ్య, స్థానిక నాయకులు యాదగిరి గౌడ్, గిరి, ప్రేమ్ కుమార్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు

# ప్రైవేట్ ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు భ్రూణ హత్యలు నివారించాలి

- సృష్టికి మూలం అమ్మ ఆడపిల్లని రక్షించుకోవడమే సృష్టి ధర్మం

**కోదాడ (మునగాల ),సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్):** ప్రైవేట్ హాస్పిటల్లో లింగ నిర్ధారణ పరీక్షలు భృణ హత్యలు నివారించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... సృష్టికి మూలం అమ్మ అని ఆ పదానికి అర్థం తెలిసేలా తల్లిదండ్రులను గౌరవించి కంటికి రెప్పల కాపాడుకోవాలని ఆయన అన్నారు. అమ్మ అనే పదానికి అర్థం వచ్చేలా రాష్ట్రంలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా కఠిన చట్టం తీసుకురావాలని అలాగే పేదరికంలో మగ్గి చాలీచాలని వేతనాలతో బ్రతుకులు వెల్లదీస్తున్న పేదలు పిల్లల్ని సాదుకోవడానికి చదువు చెప్పించడానికి సరిపడ డబ్బులు లేక ప్రైవేట్ హాస్పిటల్ లో దోపిడీ కారణంగా ఆడపిల్లలను చంపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లింగ నిర్ధారణ పరీక్షలు భ్రూణ హత్యలు చేసేవారిపట్ల కఠినంగా వ్యవహరించి వారి డాక్టరేట్ రద్దుచేసి కఠినంగా శిక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. వయోవృద్ధుల సంరక్షణ చట్టాన్ని కూడా కఠినంగా అమలు చేసి తల్లిదండ్రులను సాధకుంటే ఆస్తులు తిరిగి ఇవ్వాల్సి ఉంటుందని భరణం కూడా ఇవ్వాలని చట్టం ఉందని ఆ చట్టం గురించి ప్రతి గ్రామంలో చైతన్యం పరిచి తల్లిదండ్రులను ఆదుకోవాలని అన్నారు. ఎంతోమంది కొడుకులు కోడలు బిడ్డలు చూడకపోవడం వలన బస్టాండ్లలో రోడ్ల వెంబడి అన్నం అడుక్కుతింటూ అనారోగ్యాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.



## కార్యదర్శుల అకారణ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

- నల్ల రిబ్బన్‌తో సంఘీభావం



**మల్లాపూర్, సెప్టెంబర్ 25 (నినాదం న్యూస్ ) :** నల్లగొండ జిల్లాలో పంచాయతీ విభాగంలో చోటుచేసుకుంటున్న పరిణామాలు సంచలనంగా మారాయి. అకారణంగా సస్పెండ్ చేసిన పంచాయతీ కార్యదర్శులకు మద్దతుగా నల్ల రిబ్బన్ ధరించి మల్లాపూర్ మండలం తరపున మండల కార్యాలయంలో సంఘీభావం తెలిపారు. సస్పెన్షన్లు ఎత్తివేసి విధుల్లోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ జగదీష్, జిల్లా అధ్యక్షులు బి వంశీధర్ రెడ్డి, మండల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి చేయూత



**మల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన మాట్ల అజయ్(30) బాల్య మిత్రుడికి హైదరాబాద్ లో రోడ్డు ప్రమాదానికి జరిగి 20 రోజులు ఆసుపత్రిలో చికిత్స పొంది మృతి చెందాడు. తమతో పదో తరగతి పూర్తి చేసిన అజయ్ చిన్న వయసులోనే రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరమని, మిత్రుడు మరణాన్ని జీర్ణించుకోలేని 2009-10 పదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులు మిత్రుడి కుటుంబ సభ్యులకు రూ.20 వేలు, 50 కిలోల బియ్యం నెలసరి సామాగ్రి అందించి చేయూత గా నిలిచారు. ఈ కార్యక్రమంలో 10వ తరగతి మిత్ర బృందం కుంట రాజేందర్, నిమిషకవి రాజేష్, ముష్కరి వినోద్, గండికోట శీను, తదితరులు పాల్గొన్నారు

## భూమికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ

### సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి



**చేవెళ్ల సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ ముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి అన్నారు. గురువారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని చేవెళ్ల పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలిసి శంకర్పల్లి చౌరస్తాలో ఉన్న ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల ఆశయాల కోసం ఈనాటి యువతరం నడుము బిగించి ముందుకు సాగాలని నేటి యువతరం ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏం ప్రవలింగం మండల మహిళా సంఘం అధ్యక్షురాలు వడ్ల మంజుల లలిత సుగుణమ్మ వెంకటమ్మ చేవెళ్లమాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీను ఏఐటియుసి మండల అధ్యక్షుడు శివ కందవాడ గ్రామం శంకరయ్య దేవయ్య పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ జయంతి

**అల్వాల్, సెప్టెంబర్, 26( నినాదం న్యూస్) :** చిట్యాల చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ లోని జ్యోతి నగర్ దోబీ ఘాట్ లో రజక సంఘం కార్యదర్శి కాసర్ల నాగరాజు అధ్యక్షతన వీర తెలంగాణ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్ని కణం చిట్యాల ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహిం చారు. జిహెచ్ఎంసి కమిషనర్,
సిఐ కు ఐలమ్మ జయంతి జరుగుతున్నట్టు తెలిపినను మీ రజక సంఘం ఆధ్వర్యంలో జయంతి జరుపుకోవడానికి మాకు ఎలాంటి ఆబ్జెక్షన్ లేదని వారు తెలిపారు. కానీ కొందరు గిట్టని వారు 100కు డయల్ చేయడంతో పోలీసు వచ్చిఈ కార్యక్రమాని అడ్డుకోవడానికి ప్రయత్నించారు, తర్వాత సిఐ. జిహెచ్ఎంసి అధికారులు వచ్చి జయంతిని నిర్వహించుకోవడానికి పర్మిషన్ ఇచ్చామని చెప్పడంతో గొడవ ముగిసింది. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు కామల్ల ఐలన్న పాల్గొని మాట్లాడుతూ వీరనారి ఐలమ్మ భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దున్నే వాడికె భూమి కోసంచేసిన పోరాటం చేసి చరిత్రలో నిలిచిందన్నారు, చిట్యాల అయిలమ్మ



స్ఫూర్తితో 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచారని, తెలంగాణ రైతంగా సాయుధ పోరాటంలో 4500 మంది పోరాట యోధులు అమరులయ్యారని, ఆ పోరాట స్ఫూర్తితో గతంలో ఉన్న దోబీ ఘాట్ ను రజకులకు వచ్చే విధంగా రజకులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు పలుకుతు బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున కూడా పోరాటాలు నిర్వహిస్తామని ఐలన్న తెలిపారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు జి.పాండు, బీసీ కులం ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రొయ్యల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు బత్తిని నరసింహ గౌడ్, పిట్టల భాస్కర్, పేపర్ శ్రీనివాస్, చుక్క సుధాకర్, జోగు శ్రీనివాస్, రజక సంఘం నాయకులు ఆర్ సత్యనారాయణ,
వి.ప్రవీణ్ కుమార్, కే.శ్రీకాంత్, వి.సతీష్, ఏ.తిరుపతి,ఆర్.యాదగిరి, ఆర్.శంకర్, ఆల్ పార్టీ నాయకులు రామచంద్రం, టీ.యాదయ్య గౌడ్, సిద్ధిరాములు, కె.శంకర్ ఏం.బాబు, అజీజ్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని చిట్యాల ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా ఘనంగా నివాళులు అర్పించారు.

# లక్ష్మి వెంకటేశ్వర స్వామి హుండీ లెక్కింపు

అల్వాల్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) ఫ మల్కాజ్ గిరి ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవస్థానం లో స్వామి వారికి భక్తులు హుండీలోసమర్పించిన కానుకలను గురువారం ఎండోమెంట్ పర్యవేక్షణ అధికారి కర్క మోహన్ రెడ్డి సమక్షం లో లెక్కించగా 2,87,386రెండు లక్షల ఎనభైఏడువేల మూడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే 58రోజుల ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపులో ఆ%జూ% కార్యనిర్వహణాధికారి ఎ బి రవీంద్ర రెడ్డి . ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణా చార్యులు,అర్చకులు తులసి వెంకట రమణా



చార్యులు, కొండ పాక వేణుగోపాలా చార్యులు ,క్లర్క్ సండ్రా సుధాకర్, ఆలయ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్ రామదాసు సంతోష్ ముదిరాజ్, మాజీ ధర్మ కర్తలు, రత్నాకర్ ,గణేష్(కన్న) రవీందర్, భక్తులు, , రత్నమాల, రత్న మాణిక్యం, సూర్యకుమారి, సుధారాణి, జయశ్రీ, రేణుకా, సుబ్బారావు, బుచ్చిబాబు, , పద్మజ, కె వి ఎస్ ప్రసాద్ , గిరిధర్ రావ్ ,కె పద్మ , కె నాగేశ్వర రావ్ , సత్యవాణి, మీనాక్షి, ప్రభ, రేణుకా, వసంత, ఏ పద్మ, వరలక్ష్మి, స్వరూప,ధనలక్ష్మి మంజుల, తనూజ , కృష్ణ రెడ్డి, అనుసుర్య, గాంధీ, ప్రతిభ, తదితర భక్తులు పాల్గొన్నారు.

## ధీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే

**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** భూమికోసం,భక్తి కోసం, వెట్టి చాకిరి కోసం, విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా బుధవారం హనుమకొండ న్యూశాయంపేట లోని ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి, ఆమె చేసిన సేవలను



స్మరించుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, మాజీ ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు. అనంతరం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు పిప్రావీణ్య, సత్య శారదా దేవి, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు ప్రార్థన సామాగ్రి అందచేత

**అల్వాల్, సెప్టెంబర్, 26 (నినాదం న్యూస్):** మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు కాల్ రైట్ కన్స్ట్రక్షన్ కంపెనీ వారు పాఠశాలకు ప్రార్థన కార్యక్రమం నిర్వహించుటకు గాను కావలసిన పరికరాలనుసుమారు 30 వేల రూపాయలు విలువగల సామాగ్రిని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలైన పారిజాత అందజేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళీకృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రార్థన సమావేశానికి సమకూర్చిన పరికరాలు ఎంతో ఉపయోగపడతాయని ఇది ప్రతిరోజు మాకు అవసరమని అంతేగాక పాఠశాలలో ఎన్ సి సి. ఎయిర్ ఫోర్స్. వారికి ఎన్ సిసి పరేడ్ నిర్వహించుటకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు, ఇలాంటి మంచి కార్యక్రమానికి సహాయం చేసినటువంటి కాల్ రైట్ కంపెనీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు పారిజాత మాట్లాడుతూ ఈ పరికరాలను



పాఠశాల అసెంబ్లీ నిర్వహించుటకు . సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎన్, సి సి పరేడ్ నిర్వహించుటకు వీటిని ఉపయోగిస్తామని, వీటిని అందజేసిన కంపెనీ వారికి పాఠశాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు

## ముల్కనూర్ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**భీమదేవరపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలము ముల్కనూర్ లోని అంబెడ్కర్ కూడలి వద్ద చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ భీమదేవరపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. చాకలి ఐలమ్మ 129 జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని నివాళులర్పించి చిత్రపటానికి పూలమాల వేసినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీ నియోజకవర్గం ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ మాట్లాడుతూ తెలంగాణ వీరనారి తెలంగాణ భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన మొట్టమొదటి మహిళా చాకలి ఐలమ్మ ఆమె యొక్క ధైర్యం పోరాటం తిరుగుబాటు ఎందరో మహిళలకు ఆదర్శమని కొనియాడారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకట్ స్వామి మాదిగ ఎమ్మార్పీఎస్ నాయకులు రేణిగుంట్ల బిక్షపతి మాదిగ సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ ఆదర్ శ్రీనివాస్ కండె రమేష్ మాజీ సర్పంచ్ వంగర దళిత సంఘ నాయకులు కండే సంజీవ్ అధ్యక్షులు నక్క సునీల్ మాదిగ గజ్జల్లా రాజయ్య గొల్లైన కుమార్ కాదాస్ ప్రవీణ్ నాయకులు కొమ్ముల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆది హఠాన్మరణంపై ఎమ్మెల్యే కవ్వంపల్లి విచారం



**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్ ) :** సీనియర్ జర్నలిస్ట్, ఈటీవీ హైదరాబాద్ బ్యూరో చీఫ్ ఆదినారాయణ హఠాన్మరణంపై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు.మీడియా రంగంలో ఎంతో అనుభవం, నిబద్ధత కల ఆదినారాయణ మరణం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి, కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుడిని ప్రార్థిస్తూ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మొయినాబాద్‌లో భాజపా సభ్యత్వ నమోదు



**చేవెళ్ల సెప్టెంబర్ 26( నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలో పెద్ద మంగళారం గ్రామంలో నిర్వహించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, జాతీయ కార్యదర్శి అరవింద్ మీనన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి గ్రామంలో నిర్వహించాలన్నారు.మండల స్థాయి నాయకులు మొదలు భూతు స్థాయి కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. సభ్యత్వమే పార్టీ బలోపేతానికి పునాది అన్నారు. ఈ కార్యక్రమం... చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.రత్నం రాష్ట్ర ధార్మిక శాఖ కార్యవర్గ సభ్యులు కేశపల్లి వెంకటరామిరెడ్డి చేవెళ్ల కంటెస్టెడ్ ఎమ్మెల్యే కంజర్ల భాస్కర్ వైభవ్ రెడ్డి వెంకట్ రెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ ఆధ్వర్యంలో కొత్తపల్లి వద్ద ధర్నా

- నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించడం లేదు
- ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే కాంట్రాక్ట్ పై చర్యలు తీసుకోండి
- సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్



**బీమదేవరపల్లి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** నాసిరకం పనులు చేపడుతున్న ఎల్కతుర్తి-సిద్దిపేట హైవే నిర్మాణ కాంట్రాక్టర్ పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం బీమదేవరపల్లి,ఎల్కతుర్తి మండలాల సిపిఐ నాయకులతో కలిసి హైవే నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం బీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామం వద్ద ప్రధాన రహదారిపై సిపిఐ ఆద్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. దీంతో రహదారిపై ట్రాఫిక్ నిలిచిపోయింది. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎల్కతుర్తి - సిద్దిపేట హైవే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నాసిరకం కంకర, ఇతర సామాగ్రి వినియోగిస్తూ నాణ్యతను పాటించడం లేదని, తద్వారా రోడ్డు నిర్మాణం పూర్తి కాకముందే ధ్వంసం అవుతున్నదన్నారు. కాంట్రాక్టు పనులు దక్కించుకుని నెలలు గడుస్తున్నా పనులు సకాలంలో పూర్తి చేయకుండా కాంట్రాక్టర్ నిర్లక్ష్యము వహిస్తున్నాడని, తద్వారా స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రోడ్డు పై కంకర తేలి, దుమ్ము, దూళీతో సమీప గ్రామాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారని అన్నారు. ఈ హైవే పై ఓవర్ లోడ్ వాహనాలు నియాంత్రిచాలని, రోడ్డు సకాలంలో పూర్తి కాకపోవడంతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. నాసిరకం పనులు నిర్వహిస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సదరు కాంట్రాక్టర్ ను ప్రభుత్వం బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఆదరి శ్రీనివాస్ ,జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు ఊటుకూరి రాములు,కర్రె లక్ష్మణ్, సీనియర్ నాయకులు సిరబోయిన కరుణాకర్, మోతె లింగారెడ్డి, మునిగాల బిక్షపతి, మంచాల రమాదేవి, కె. వెంకటరమణ, కొట్టెపాక రవి,శంకర్ నాయక్,మంచాల తిరుపతి, మర్రి విజయ్, గడ్డం రాజనర్సు, మార్పు కృష్ణారెడ్డి, నిమ్మల మనోహర్,బత్తిని సదానందం, రావుల తిరుపతి, టేకుమట్ల కుమారస్వామి, శనిగరం రాజ్ కుమార్, పంతనం స్వామి,మార్పు సంజీవరెడ్డి, పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాత పెన్షన్ విధానం అమలు చేయాలి



- పెండింగ్ బిల్లుల సమస్యలు పరిష్కరించాలి
- జులై 1వ 2024 తేదీ నుంచి పీఆర్సీని ప్రకటించాలి
- పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయాలి
- టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 26(నినాదం న్యూస్) :** కరీంనగర్ : ఈరోజు జరిగిన కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘ కార్యవర్గ సమావేశంలో పలు అంశాలను చర్చించి సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా తీర్మానించడం జరిగింది

జిల్లా కార్యవర్గ సమావేశంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, నెల మొదటి తేదీన ఉద్యోగులు జీతం ఇవ్వడంపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది

ప్రభుత్వము ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లే ప్రధానమైన బాధ్యత ఉద్యోగులకు ఉండడం అట్టి సంక్షేమ పథకాలకు సత్ఫలితాలను కలిగించే విధంగా ఉద్యోగుల కష్టపడుతున్నారని వారు తెలపడం జరిగింది.అదేవిధంగా జూలై మాసంలో కురిసిన వర్షాలకు ప్రకృతి వైపరీత్యంతో అల్లాడిపోయిన నిర్వాసితులకు రాష్ట్ర సంఘం ద్వారా 130 కోట్లు ఇవ్వడంపై తెలంగాణ ఉద్యోగులందరికీ టీఎన్జీవోల సంఘం తరపున ప్రతి ఉద్యోగికి హృదయపూర్వక కృతజ్ఞతలు,అదేవిధంగా ఈరోజు జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఉద్యోగులకు ఉన్నటువంటి కొన్ని సమస్యలపై చర్చించడం జరిగింది ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన కొన్ని సమస్యలపై చాలామంది ఉద్యోగులు అసంతృప్తితో ఉన్నారని తెలియజేయడం జరిగింది ఇట్టి సమస్యలను ఎజెండాను తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణరావు జిల్లా నాయకుల ఆమోదంతో ప్రవేశపెట్టడం జరిగింది ఉద్యోగులకు ఉన్నటువంటి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని సదుద్దేశంతో కార్యక్రమ కార్యవర్గ సమావేశం మొదలవడం జరిగింది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల సమస్యలతోపాటు సీపీఎస్ ను రద్దు చేసి జులై 1వ తేదీ 2024 నుంచి పీఆర్సీని అమలు చేయాలని టీఎన్జీవో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం జిల్లా కేంద్రంలోని టిఎన్జివో సంఘ భవనంలో ఏర్పాటు చేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చాలా కాలంగా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సరెండర్ లీవ్, మెడికల్ రియంబర్స్మెంట్ బిల్లులు, పిల్లల పెళ్లిలకని విత్ డ్రా చేసుకున్న జీపీఎఫ్ ఖాతాలోని డబ్బులు, ఇలా అనేక సమస్యలతో తమ డబ్బులు తమకు రాక నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎస్ ఉద్యోగులు అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్నారని, ప్రభుత్వం జీవో నెంబర్ 79 విడుదల చేసిన క్రమంలో జిల్లా కలెక్టర్ యుద్ధ ప్రతిపాదికన కారుణ్య నియామకాలు చేపట్టి వారి కుటుంబాలను ఆదుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ఉద్యోగుల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనిచో కేంద్ర సంఘం ఇచ్చే పిలుపు మేరకు ఉద్యోగుల నిరసన కార్యక్రమాలు చేపట్టి సమస్యలు పరిష్కరించుకునే దిశగా ఉద్యోగులందరం ఐక్యత చాటుతామన్నారు

అదేవిధంగా ఈరోజు అసోసియేట్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రవీందర్ రెడ్డి కి కేంద్ర సంఘం నాయకులుగా చేతులు స్వీకరించిన రాగి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన కోట రామస్వామి, శంకర్, అదేవిధంగా విరమణ పొందిన రాజ నరేందర్ రావు, కిషన్ పటేల్, ఘనంగా సన్మానం చేయడం జరిగింది. జగిత్యాల జిల్లా మామిడి రమేష్ కూతురు గుడిసెల శ్రీనివాస్ కూతురు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లుగా నూతనంగా రిక్రూట్మెంట్ అయిన సందర్భంగా వారికి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగం లక్ష్మణరావు టిఎన్జీవోల కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా జేఏసీ చైర్మన్ ఇరుమళ్ళ శారద,అర్బన్ అధ్యక్షులు సర్దార్ హర్మీంధర్ సింగ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్ కార్యదర్శి, నేరెళ్ల కిషన్ , తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, కార్యదర్శి అంబటి నాగరాజు, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్, కార్యదర్శి లవ్ కుమార్,హుజురాబాద్ అధ్యక్షులు చింతల సందీప్, జమ్మికుంట అద్యక్షులు ప్రభాకర్, జిల్లా నాయకులు రమేష్ గౌడ్, ప్రసాద్ రెడ్డి,పవన్ కుమార్, ఎల్ సబిత,ఎం సునీత, శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**జగిత్యాల, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** జగిత్యాల రూరల్ పోలిస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మి పూర్ గ్రామ శివారులో గుర్తు తెలియని పురుషుని మృతదేహం లభ్యం అయిందని గురువారం జగిత్యాల రూరల్ పోలీసులు వెల్లడించారు. 30 %-% 35 మధ్య వయసు గల యువకుడు లక్ష్మీపూర్ గ్రామ శివారు లోని వెంకటేశ్వర స్వామి గుట్ట మీద ఉరి వేసుకుని చనిపోయినాడని పేర్కొన్నారు. ఆచూకీ తెలిసిన వారు జగిత్యాల రూరల్ ఎస్ ఐ 8712656822 ,జగిత్యాల రూరల్ సిఐ 8712656816 నంబర్లలో సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చున్నారు.

## ప్రతిభ చాటిన విద్యార్థులకు కలెక్టర్ అభినందన



**పెద్దపల్లి ప్రతినిధి, సెప్టెంబర్26( నినాదం) :** జాతీయ కుంగ్ ఫూ, కరాటే, తైత్వాండ్ పోటీలలో ప్రతిభ చాటిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జాతీయ ఛాంపియన్షిప్ 2024 పోటీలలో పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నుండి 24 మంది బాలికలు పాల్గొని ఉత్తమ ప్రతిభ చాటారని అన్నారు. వివిధ కేటగిరీలలో బాలికలు 20 బంగారు పతకాలు, 4 వెండి పతకాలు సాధించారని అన్నారు.విద్యార్థినులకు కరాటే, కుంగ్ ఫూ, తైత్వాండ్ పై శిక్షణ అందించిన మాస్టర్లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే లెజెండ్ హీరో సుమన్ తల్వార్, మంకీ ఫిస్ట్ కుంగ్ ఫూ మాస్టర్ సతీష్ పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ పోరాటం

# స్ఫూర్తిదాయకం



**చేవెళ్ల సుప్రభాతం 26 (నినాదం న్యూస్):** భూమి కోసం, భుక్తి కోసం, దోపిడీ పీడన నుంచి విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని అందవాడ రజక సంఘం నాయకులు అన్నారు. గురువారం చేవల పట్టణ కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి, మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ప్రతీక అని, ఐలమ్మ చూపిన తెగువ సామాజికంగా దిగువ ఉన్న జనానికి ప్రేరణ, స్ఫూర్తినిచ్చిందని, సాయుధ ఉద్యమ సమయంలో ఐలమ్మ చూపిన ధైర్య సాహసాలు ఎనలేనివని గుర్తు చేశారు. తెలంగాణ పౌరుషాన్ని త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు చాకలిఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కందవాడ రజక సంఘం అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు నారాయణ,ప్రధాన కార్యదర్శి చెంద్రయ్య శ్రీనివాస్, కమిటీ సభ్యులు.. సంగం పెద్దలు దేవయ్య చెంద్రయ్య బాలయ్య వెంకటయ్య. నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకు బండిని సాగిస్తున్న వడ్డెరలు

**కొల్చారం, సెప్టెంబర్ 26 ( నినాదం న్యూస్) :** ప్రభుత్వ పథకాలు అందక బ్రతుకు జీవుడా అని జీవనం సాగిస్తున్న బడుగు బలహీనులు వడ్డెరలు. రాయి కుట్టి జీవనం సాగించే వడ్డెరలు ఇతర పనులు రాక ఏమి చేయాలో తోచక అయోమయ స్థితిలో ఉన్న కొల్చారం మండలం వడ్డెరలు. రాయి కొట్టి జీవనం సాగిద్దాం అనుకుంటే నిషేధమంటూ అడ్డుకు వస్తున్న ప్రభుత్వ అధికారులు వారి సమస్యలు వర్ణనాతీతం. ఈ సంఘటన మండల కేంద్రమైన కొల్చారంలో చోటుచేసుకుంది. వడ్డెరుల సమస్యలు తీర్చాలని కొల్చారం మండల వడ్డెర సంఘం అధ్యక్షుడు జరుపటి రాజు, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తిరి మారయ్యతో కలిసి గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జరుపటి జైపాల్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మారయ్య మాట్లాడుతూ కొల్చారంలో ఫారెస్ట్ అధికారులు వడ్డరులను రాళ్లు కొట్టకుండా అడ్డుకుంటున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. కాగా గ్రామంలోని వడ్డరులు స్థానిక తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో తరాలుగా రాయి కొట్టి జీవనం



సాగిస్తున్నారన్నారు. ఇటీవల నూతనంగా వచ్చిన బీట్ ఆఫీసర్ వారిని రాళ్లు కొట్టనీయడం లేదని, దీంతో వారి ఉపాధి దెబ్బతింటుందని, వారి కుటుంబాలు రోడ్డున పడతాయి అన్నారు. వడ్డరులకు రాళ్లు కొట్టడం తప్ప మరో పని రాదన్నారు. ఈ విషయమై తాము తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ ను కలువగా సానుకూలంగా స్పందించి, ఈ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్కు లేఖ రాశారన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేశం, తెలంగాణ రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎత్తరి మారయ్య, కొల్చారం మండల అధ్యక్షుడు జరుపటి రాజు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కుబడిగా సర్వే చేశారంటూ గొండ్రియల గ్రామస్తుల ధర్నా

- గ్రామం మొత్తం వరద వస్తే కొంతమందికే పరిహారం అందించారు
- వరద నష్టపరిహారం అందించాలంటూ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేత

**కోదాడ, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** వరద నష్టపరిహారం అందించాలి అని అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన 30 మంది లబ్ధిదారులు బిజెపి కోదాడ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ జిల్లా జనార్దన్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారులు మొక్కుబడిగా సర్వే చేశారు అని తెలిపారు. వరద ఉధృతి వలన గొండ్రియల గ్రామం మీద కు రావడంతో గ్రామంలో నడుము లోతు నీరు ప్రవహించింది అని దీంతో అన్ని ఇళ్లల్లోక నీరు చేరింది అని దీంతో వస్తువులు మోటర్లు అనేక విలువైన వస్తువులు కొట్టుకొని పోయాయి అని తెలిపారు. అదే రాత్రిపూట నిద్రించే సమయంలో ఈ వరద ఉధృతి వస్తే అనేకమంది మృత్యువాత



పడేవారు అని తెలిపారు. మా గ్రామం వరద ఉధృతి వలన చాలావరకు కోల్పోయాము అని తెలిపారు. ప్రభుత్వం ఆదుకుంటదేమో అని అనుకుంటే అధికారులు సర్వే మొక్కుబడిగా చేసి వదిలేశారు. గ్రామం మొత్తం వరద వస్తే కొంతమందికే వరద నష్టపరిహారం ఎలా అందిస్తారు అని అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించారు. వారికి నచ్చిన వారి పేర్లను నమోదు చేసుకుని వారికే ఇచ్చారని అసలైన లబ్ధిదారులు 30 కుటుంబాలు ఉన్నాయని వారిని వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. అనంతరం ఇంచార్జ్ ఆర్డిఓ శ్రీనివాస లకు వినతి పత్రం అందజేశారు. వారి వెంట నెల్లూరు జనార్దన్ రావు,నాగరాజు, బయ్యపు కొండలు, జిల్లా సత్యనారాయణ, సైదయ్య లింగస్వామి, కనకలక్ష్మి, బిందు తదితరులు పాల్గొన్నారు

### సీసీఎంబీని సందర్శించిన

# గాయత్రీ విద్యార్థులు




**పెద్దపల్లి, సెప్టెంబర్ 26 ( నినాదం) :** హైదరాబాద్ హబ్సిగూడలోని సీసీఎంబీని (సెంటర్ ఫర్ సెల్యులర్ మాలిక్యులర్ అండ్ బయాలజీ )ఓపెనింగ్ డే సందర్భంగా గాయత్రి జూనియర్,డిగ్రీ కళాశాల విద్యార్థులు గురువారం సందర్శించారు. డీఎన్ఏ, ఫింగర్ ప్రింటింగ్, డిఎన్ఏ సిక్వ్యాన్సింగ్, జినోమిక్స్ ,మ్యుటేషన్స్, స్పెక్ట్రాస్కోపీ ఈ పరిశోధనల గురించి అవగాహన పొందారు. గాయత్రి విద్యాసంస్థల అధినేత అల్లంకి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు ఇలాంటి సందర్శనల వల్ల విద్యార్థులలో నైపుణ్యత, సృజనాత్మకత పెరుగుతుందన్నారు. అధ్యాపకులు రాజు, ఆమని,స్పందన పాల్గొన్నారు.



### సురేష్ నాయక్ కుటుంబన్ని పరామర్శించిన

# టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**మాదాపూర్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** ప్రతినిధి మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ సురేష్ నాయక్ కుటుంబన్ని పరామర్శించిన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...సురేష్ నాయక్ నిబద్ధత కలిగిన కాంగ్రెస్ నాయకుడని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ఎవరు ఎన్ని ప్రలోబాలు పెట్టిన చివరి శ్వాస వరకు కాంగ్రెస్ కోసం కృషి చేసిన వ్యక్తి సురేష్ నాయక్ అని, అటువంటి వ్యక్తి ను కోల్పోవడం బాధాకరమని అన్నారు. సురేష్ నాయక్ చనిపోయిన బాధతో వారి తల్లి కూడా పది రోజుల క్రితం మరణించడం తనను తీవ్ర దిగ్భ్రాంతి కు గురించేసిందని అయన అన్నారు. వారి కుటుంబనికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అయన తెలిపారు..ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, జెరిపేటి జైపాల్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, మహిపాల్ యాదవ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



- చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటు చేయిస్తా

**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ భౌరంపేట్ లో తెలంగాణ పోరాట యోధురాలు స్వర్గీయ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి కోసం,భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. భౌరంపేట్ లో చాకలి ఐలమ్మ విగ్రహా ఏర్పాటుకు కృషి చేయాలని సంగం నాయకులు కోరగా తన వంతుగా విగ్రహానికి అయ్యే ఖర్చు మొత్తం తానే అందిస్తానని కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చాకలి



సంగం నాయకులు చాకలి సత్తయ్య, చాకలి జీతయ్య, చాకలి అశోక్, చాకలి నర్సింహా, చాకలి అంజయ్య, చాకలి రాజు, సంగం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాటం నేటి తరానికి స్ఫూర్తి దాయకం : సామెల్ కార్తీక్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం) :** ప్రతినిధి శేరిలింగంపల్లి తెలంగాణ రాష్ట్ర సాయుధ పోరాటంలో భూమి కోసం చేసిన పోరాట ఉద్యమకారిణి, నేటి తరం యువతకు పోరాట పటిమకు దిక్సూచి చూపించిన వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాలతో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్ తో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఘన నివాళి అర్పించిన 106 డివిజన్ కంటెస్ట్ కార్పొరేటర్ సామెల్ కార్తీక్, కార్యక్రమంలో యువజన, విద్యార్థి, అసెంబ్లీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 26 (నినాదం) :** ప్రతినిధి గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీలో తెలంగాణ వీర వనిత చిట్యాల ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ చిట్యాల ఐలమ్మ (సెప్టెంబరు 26, 1895 - సెప్టెంబర్ 10, 1985) చాకలి ఐలమ్మగా గుర్తింపు పొందిన తెలంగాణ ఉద్యమకారిణి వీరవనిత అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని అన్నారు. 2022 నుండి తెలంగాణ ప్రభుత్వం ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోంది. తెలంగాణ వీరవనిత చిట్యాల ఐలమ్మ పోరాటం గురించి మాట్లాడుతూ దొరోడు ఏం చేస్తాడ్రా అని ధైర్యంతో రోకలి బండ చేతబూని గూండాలను తరమి కొట్టింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ హరికృష్ణ చారి గోపి నగర్, బేరి చంద్రశేఖర్ యాదవ్, సత్యమ్మ, నీలమ్మ, కుమ్మరి కుంట్ల సౌజన్య, కంపాటి మల్లమ్మ, కుమ్మరి కుంట్ల కోటమ్మ, సాకలి నాగరాజు రజక రసాల బాలు, ఏం మహేందర్, శ్రీనాథ్, సతీష్, శేఖర్, కృష్ణ, అశోక్, రాజేష్, గురుమూర్తి సాగర్ మేస్త్రి, మరియు బీసీ నాయకులు మై బీసీ మహిళా సంఘాల నాయకులు యువజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఓటరు నమోదు ప్రక్రియలో భాగస్వాములవ్వండి

### రాజకీయ నాయకులతో తహసీల్దార్ విజయ్ కుమార్





**కొడంగల్ నినాదం :** కొడంగల్ పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విజయ్ కుమార్ బుధవారం అన్ని రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. వారితో మాట్లాడుతూ, ఓటరు జాబితా తయారు లో తమవంతు భాగస్వామ్యం అవ్వాలని సూచించారు. ఇదివరకే ఓటరు జాబితా ప్రక్రియ దాదాపుగా పూర్తైందనీ, ఇంకా ఎవరైనా మార్పులు, చేర్పులు, తొలగింపులలో తప్పిపోయినట్లైతే, గ్రామాలలో బూత్ స్థాయి అధికారులకు సమాచారం ఇవ్వాలని వారికి సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ అనిత, రాజకీయ పార్టీల నాయకులు రమేష్, గుల్షన్,శంకర్ నాయక్,వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ సిద్ధాంతి రజాక సంఘంలో

# చాకలి ఐలమ్మ జయంతి

- ఇద్దరు ఎమ్మెల్యేలు హాజరు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్
- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**శంషాబాద్ సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్ ) :** రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని సిద్ధాంతి గ్రామంలో చాకలి ఐలమ్మ 129వ జయంతి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లు వై కుమార్ రజక సంఘం సభ్యులు ఏర్పాటుచేసిన చేశారు. రాజకీయాలక తీతంగా చాకలి ఐలమ్మ జయంతి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



**కొడంగల్ నినాదం :** తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు కొడంగల్ పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు.పట్టణం లోని అంబేద్కర్ కూడలిలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు భూమి దక్కాలని, వెట్టిచాకిరి నుంచి విముక్తి కలిగించాలని, నాటి రజాకార్లు,పెత్తందారీ వ్యవస్థ పై, భూస్వామ్య వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన వీరవనిత యని ఆమె పోరాట పఠిమను గుర్తుకు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, మండల అభివృద్ధి అధికారి ఉషశ్రీ వికారాబాద్ జిల్లా రజక సంఘాల ఉపాధ్యక్షులు వెంకటయ్య కొడంగల్ పట్టణ రజక సంఘం గౌరవ అధ్యక్షులు చంద్రప్ప కోడంగల్ పట్టణ అధ్యక్షులు ముత్యప్ప ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ కోశాధికారి రవి బాలరాజు రఘు అంజిలప్ప తుంకిమెట్ల, అంజిలయ్య త్యాలమద్ది శంకర్ తదితరులు పాల్గొన్నారు

## నూతన ఎంఈఓ నియామకం పట్ల హర్షణీయం



**కొడంగల్ నినాదం :** దుద్యాల మండల నూతన విద్యాధికారి గా విజయ రామా రావు బాధ్యతలు స్వీకరించడం పట్ల పలువురు ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, పాఠశాల బలోపేతానికి తోడ్పాటు అందించాలనీ ఆయనను కోరారు. ఈకార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర కార్యదర్శి రవీందర్ గౌడ్, యూటిఎఫ్ అధ్యక్షుడు మల్లప్ప, ప్రధాన కార్యదర్శి కూర నరసింహులు, జిల్లా బాధ్యులు మల్లేశం, రాములు, సుధాకర్, చందర్, రవి, శ్రీనివాస్, రామకృష్ణ, అంజనాయక్, యాదగిరి, హర్షబేగం, సాలిబాయ్ తదితరులు పాల్గొన్నారు

## ముచ్చింతల గ్రామానికి చిలకమర్రి నరసింహ వల్ల ఎటువంటి ఉపయోగం లేదు

**శంషాబాద్ గురువారం 26 (నినాదం న్యూస్) :** ముచ్చింతల గ్రామం ప్రశాంతతకు మారుపేరు అటువంటి గ్రామం లో గత కొంతకాలంగా ఒక వ్యక్తి వల్ల నిరంతరం అలజడి రేగుతూ గ్రామంలో ఉద్వేగ పరిస్థితి నెలకొన్నది. శంషాబాద్ మండలం, ముచింతల గ్రామంలో కేవలం నివాసం ఉంటూ తెలంగాణ రాష్ట్ర మాజీ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు చిలకమర్రి నరసింహ వల్ల ఈ అస్తవ్యస్తమైన పరిస్థితి ఏర్పడింది. కమిషన్ సభ్యులుగా కొనసాగుతున్న కాలంలో ఈ గ్రామానికి ఎటువంటి ప్రభుత్వ పథకాలు గాని దేవాలయాలు, గ్రంథాలయాలు, కమ్యూనిటీ హాల్స్, మహిళా సమాఖ్య గృహాలు, అంగన్వాడి భవనాలు, రోడ్లు మరియు గ్రామ నిరుపేదలకు ఒకటైన డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఇప్పించలేని నిస్సహాయ స్థితి. తన వెంబడి తిరిగిన అనుచరులకు,యువతకు ఉపాధి, ఆర్థిక విషయాలలో ఎటువంటి ప్రయోజనం చేకూర్చలేదు తాను మాత్రం లాభం పొందాడు. ఈ విషయంలో గ్రామ యువత, మహిళలు, వృద్ధులు, ప్రజలు నిరుత్సాహానికి గురయ్యారు. మొదటినుంచి ఇతని వ్యవహారం వివాదాస్పదంగా ఉంటూ గ్రామంలో జరిగే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుపడుతూ బ్లాక్మెయిల్ కు పాల్పడుతున్నాడు. చిలకమర్రి నరసింహ చరిత్ర చూసుకుంటే ఇతని వల్ల ముచ్చింతల గ్రామానికి నాటి నుంచి నేటి వరకు ఎటువంటి ప్రయోజనం చేకూరలేదు, పోగా జరిగిన నష్టాలే ఎక్కువ గ్రామంలోని వృద్ధులకు, ఒంటరి మహిళలకు, వితంతువులకు మై హోమ్ సంస్థ ద్వారా లభించే ఫలాల కు ఇతను అడ్డుపడ్డాడు, అదేవిధంగ గతంలో పోచమ్మ గుడి, కర్మకాండల సమయంలో తలనీలాలు సమర్పించే భూమి వ్యవహారంలో గ్రామస్తులను మభ్యపెట్టి మై హోమ్ సంస్థ యాజమాన్యం మీదికి ఉసిగొలిపి నేటికీ కూడా ఈ విధంగానే కక్షపూరితంగా వ్యవహరిస్తూ వస్తున్నాడు. మొన్నిమధ్య అతనిపై జరిగిన దాడి వ్యక్తిగత వ్యవహారంగా గ్రామస్తులు భావిస్తున్నారు.

## డిసిసిబి బ్యాంక్ నీ ఆకస్మికంగా తనిఖీ చేసిన టేస్కాబ్ చైర్మన్ మార్నెనీ



**వరంగల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్):** వర్ధన్నపేట మున్సిపాలిటీలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (డిసిసిబి) బ్యాంక్ నీ తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెనీ రవీందర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్బంగా రుణమాఫి 2024 కింద లబ్ధి పొందిన రైతులకు తిరిగి కొత్త పంట రుణాలు ఇవ్వాలని,అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలిడ్ ఆధార్లుగా ఉన్నటువంటి ఎర్రర్ లను ప్రభుత్వం వారి అనుమతితో సరియైన ఆదార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేల చేయాలని అన్నారు. బంగారం రుణాలు,లోన్ రికవరీ పై దృష్టి సారించాలని బ్యాంక్ సిబ్బందికి సూచనలు ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమం లో ప్యాక్స్ చైర్మన్ రాజేష్ ఖన్నా, బ్యాంక్ మేనేజర్ సమత,బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## నైజాంకు వ్యతిరేకంగా పోరాటం చేసిన వీరవనిత: చాకలి ఐలమ్మ


**-సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శి అల్లి దేవేందర్**



**-సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు**

**చేవెళ్ల సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్ ):** భూమికోసం వెట్టి చాకిరే విముక్తి కోసం నైజాం నవాబులకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీరవనిత, చాకలి ఐలమ్మ అని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు.
చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి పట్టణ కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకంగా ఉద్యమించిన గొప్ప యోధురాలని నిజాం నిరంకుశ పాలనకు రజాకార్లకు వ్యతిరేకంగా పటేల్ పట్వారి లా దేశ్ముకుల దురాగతాలకు పిడికిలి బిగించి రోకలి బండతో ఉద్యమాన్ని ప్రారంభించిందని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటం గొప్ప పోరాటమని సామాన్య ప్రజలను కూడా ఒక చేత ఎర్ర జెండా ఒక చేత తుపాకీ పట్టించిన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని అన్నారు చాకలి ఐలమ్మ గొప్ప కమ్యూనిస్టుగా ఎర్రజెండ చేతబట్టి గ్రామాల్లోని దొరలను తరిమి తరిమి కొట్టి పేదలకు భూములు పంచిందని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4000 మంది కమ్యూనిస్టులు అమరులు అయ్యారని పేదలకు 10 లక్షల ఎకరాల భూములను పంచిన చరిత్ర ఎర్ర జెండాకు కమ్యూనిస్టులకు ఉందని అన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కు ఎలాంటి సంబంధం లేని ఆర్ఎస్ఎస్ బిజెపి చరిత్రను వక్రీకరిస్తూ ప్రచారం చేయడం సరి కాదన్నారు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దేశంలోని గొప్ప పోరాటం అని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు శంకర్పల్లి మున్సిపల్ యూనియన్ ఉపాధ్యక్షులు సత్యం, సిఐటియు నాయకులు కృష్ణా శరణప్ప అంజయ్య జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# మండల కేంద్రంలో కళా ఉత్సవ కార్యక్రమం






**కొల్చారం సెప్టెంబర్ 26 (నినాదం న్యూస్)**
మెదక్ జిల్లా మండల కేంద్రమైన కొల్చారం లో కళా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మండల వనరుల కేంద్రంలో మండల విద్యాధికారి అధ్యక్షతన నిర్వహించిన ప్రదర్శనలో ఏడు ఉన్నత పాఠశాలల నుండి పాల్గొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఏడు విభిన్న రకాల పోటీ ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో విజేతలు జిల్లాలో జరగనున్న జిల్లా స్థాయి కళా ఉత్సవ్ లో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణ, ఉపాధ్యాయులు రమణ, మధుకర్, నరేష్ చారి మండల సిబ్బంది సంపత్ కుమార్, రాజశేఖర్, సాయి కుమార్, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రజాక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 129 వ జయంతి

**శంషాబాద్ గురువారం 26 (నినాదం న్యూస్):** శంషాబాద్ మండలం, పెద్దతూప్ర గ్రామంలో రజాకా సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి శంషాబాద్ మాజీ ఎంపీపీ విద్యాల జయమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు. జయమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణలో ఒక గొప్ప భూపోరాట యోధురాలు నేటితరం మహిళలకు ఆమె జీవిత చరిత్ర తెలియాల్సి ఉంది అని ఆమె మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరడి తెలంగాణ ప్రజాల తెగువను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటినా నిప్పుకణిక మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ గారి 129వ జయంతి కార్యక్రమానికీ ముఖ్య అతిధిగ పాల్గోని పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధేవిధంగా పాలమాకుల మరియు సిద్దెంతి లో నిర్వహించినటువంటి




జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు, గ్రామస్థులు మరియు తధితరులు పల్గొన్నారు.

# కాడారం విద్యాసాగర్ పోరాటం మరువలేని



**చేవెళ్ల, సెప్టెంబర్ 26( నినాదం న్యూస్):** చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ గారి విగ్రహం వద్ద ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు కాడారం విద్యాసాగర్ గారి 2వ వర్ధంతి సందర్భంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కారంచేడు, చుండూరు ఉద్యమాలలో చాలా చురుగ్గా పాల్గొని, యువతకు మార్గదర్శకమయ్యారు. ఒకవైపు కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేస్తూ, సమ సమాజం కోసం మహోత్తర పోరాటం చేశారన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బేగరి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు బుడ్డనోళ్ల కృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి యంజాల వినోద్, చేవెళ్ల డివిజన్ అధ్యక్షులు యాదగిరి, చేవెళ్ల మండల అధ్యక్షులు మల్లెపల్లి శ్రీనివాస్, షాబాద్ మండల అధ్యక్షులు సిరిసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా బరువుతగ్గాలా?



సాయంత్రం పూట వీటిని తినకండి
రోడ్డుపై వాకింగ్‌కు వెళ్తున్నప్పుడు పక్కనే ఉన్న స్ట్రీట్ హోటల్ నుంచి వాసన ముక్కు పుటాలను తాకగానే చాలా మంది కంట్రోల్ తప్పుతారు. వెంటనే అక్కడికి వెళ్లి ఓ ప్లేట్ ఆర్డర్ చేసి హాయిగా ఆరగిస్తారు. అంతే కష్టపడి కోల్పోయిన కేలరీలు ఒక్క నిమిషంలో తిరిగి వస్తాయి. ఇలా నిరంతరం చేస్తుంటే కొవ్వు తగ్గడం సాధ్యం కాదు. సాధారణంగా మధ్యాహ్నం పూట చాలా మంది కాస్త ఎక్కువగానే ఆహారం తీసుకుంటారు. ఇలా భారీ భోజనం చేసిన తర్వాత సాయంత్రం పూట కూడా అధిక క్యాలరీలు ఉండే ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి డౌంజర్ అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ముఖ్యంగా సాయంత్రం తర్వాత ఎలాంటి ఆహారం తినకూడదో నిపుణుల మాటల్లో మీ కోసం..

శీతల పానీయాలు
సూర్యాస్తమయానికి ముందు, తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ శీతల పానీయాలు తీసుకోకూడదు. వీటికి వీలైనంత దూరంగా ఉండాలి. చక్కెర అధికంగా ఉండే సోడా పానీయాలు ఆరోగ్యానికి చాలా హానికరం. అవి బరువు పెరగడమే కాకుండా అనేక వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతాయి. శీతల పానీయాలతోపాటు ఆల్కహాల్‌కు కూడా దూరంగా ఉండాలి.

చీజ్
చాలా ఫాస్ట్ ఫుడ్స్ లో చీజ్ ఉంటుంది. పిజ్జా, బర్గర్, పాస్తా వంటి ఆహారాలలో చీజ్ తప్పనిసరిగా ఉంటుంది. ఇందులో ఉప్పు, సోడియం ఎక్కువగా ఉంటాయి. అంతేకాకుండా ఇందులో సంతృప్త కొవ్వు కూడా అధికంగా ఉంటుంది. ఇటువంటి ఆహారాలు కొలెస్ట్రాల్, రక్తపోటు, మధుమేహం ప్రమాదాన్ని పెంచుతాయి.

ప్రాసెస్ చేయబడిన ఆహారాలు
సాసేజ్‌లు, బేకరీల నుంచి ఇన్‌స్టంట్ నూడుల్స్ వరకు- ఈ రకమైన ఆహారాలలో చక్కెర, ఉప్పు కేలరీలు ఎక్కువగా ఉంటాయి. అవి బరువును పెంచుతాయి. అలాగే బహుళ వ్యాధుల ప్రమాదాన్ని సృష్టిస్తాయి. అలాంటి ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది.

బరువు తగ్గడానికి తినదగిన స్నాక్స్
ప్రోటీన్ ఉన్న ఆహారాన్ని ఎంచుకోవాలి. ప్రొటీన్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. పని చేయడానికి కావల్సిన శక్తిని అందిస్తుంది. మధ్యాహ్నం వేళల్లో చిక్కీ, ముంగ్ కలై చాట్ తినవచ్చు. అలాగే మఖానా, ఉడికించిన శనగలు వంటి ఆహారాలు కూడా తినవచ్చు. ఇవి కడుపుని నింపడంతో పాటు బరువు తగ్గడానికి కూడా సహాయపడతాయి. అధిక నూనె, సుగంధ ద్రవ్యాలు, కొవ్వు పదార్ధాలకు దూరంగా ఉండాలి.